క్లుప్తంగా

నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా



కడ్తాల్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆమనగల్లు ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంతో పాటు, ముద్వీన్‌లో సోమవారం ఉదయం 9.30 గంటలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ నున్నామని సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటే శ్‌గుప్తా తెలిపారు. ఆదివారం ఆయన మాట్లా డుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి హాజరుకానున్నారని పేర్కొ న్నారు. రైతులు దళారులను నమ్మి మోసపో కుండా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని, మద్దతు పొం దాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

సమ్మర్ క్యాంపును వినియోగించుకోండి

ఇబ్రహీంపట్నం రూరల్: వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత రెషిడెన్షి యల్ సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ అనం గారి భాస్కర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. వేసవి సెలవుల నేపథ్యంలో జిల్లా స్థాయి ఉచిత రెసిడెన్షియల్ స్పెషల్ కోచిం గ్ మే 2 నుంచి 14 వరకు ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యాపీఠ్‌లో ఆర్ట్స్, మేకప్, మ్యూజిక్, డోలక్, డ్రమ్స్, ప్యాడ్స్ కోలాటం, నృత్యం, పాటలు, మాయాజాలం, సైన్స్ ప్రయోగాలు తదితర వాటిపై శిక్షణ ఇస్తున్నామని పేర్కొ న్నారు. ఈ క్యాంపునకు 8,9,10 తరగతుల పరీక్ష రాసిన వారే అర్హులని తెలిపారు. పరిమిత సంఖ్యలోనే సీట్లు ఉన్నాయని, పోటీ నేపథ్యం లో ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. చిన్నా రులు నిర్వాహకుల సూచనలు, సలహాలను పాటించాలని సూచించారు.

యువతి వివాహానికి చేయూత

కడ్తాల్: మండల పరిధి సాలార్‌పూర్ గ్రామా నికి చెందిన నేనావత్ అనిత- చందర్ దం పతుల కూతురు స్వాతి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం ఆయన వేడుకకు హాజరై రూ.21 వేలతో పాటు, పట్టుచీ రను బహూకరించారు. మాజీ ఎంపీపీ సువా లి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీ టీసీ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, లాయక్‌అలీ, జైపాల్, గోపాల్, అంజి, శ్రీకాం త్, దాస్య, మల్లేశ్, రాజు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వడగళ్ల వాన

యాచారం: మండల పరిధి పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. నక్కర్తమేడిప ల్లి, నానక్‌నగర్, మల్కీజ్‌గూడ, కొత్తపల్లి, తక్క ళ్లపల్లిలో వడగండ్లు పడ్డాయి. పలుచోట్ల మామిడి తోటలు దెబ్బతిన్నాయి. కూరగా యల పంటలకు నష్టం వాటిల్లింది.

'రైతు నమోదు' నేటి నుంచి

యాచారం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫార్మర్ ఐడీ నమోదు కార్యక్రమం సోమవారం నుంచి యాచారం మండలంలో ప్రారంభం కానుందని మండల వ్యవసాయ అధికారి రవి నాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 5 నుంచి 31 వరకు కార్యక్రమం కొనసాగుతుం దని పేర్కొన్నారు. అనంతరం ప్రతి రైతుకు డిజిటల్ గుర్తింపు కార్డు జారీ చేయనున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.

నేటి నుంచి వేసవి శిక్షణ శిబిరం

ఆమనగల్లు: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి 19వ తేదీ వరకు మండల పరిధి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని ఎంఈఓ పాండు ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో చిన్నారులకు కరాటే, యోగా, ఆటలు, పాటలు, డ్రాయింగ్, సాంస్కృతిక ప్రదర్శనలలో తర్ఫీదు ఇవ్వ నున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శిక్షణ ఉంటుందని, బాలబాలికలకు అల్పాహారం సౌకర్యం కల్పించ నున్నామని ఆయన వివరించారు. ఈ అవకా శాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సూచించారు.

గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడి మృతి

చేవెళ్ల: గుండెపోటుతో ముడిమ్యాల కాంగ్రెస్ నాయకుడు కొరే రాజు(43) ఆదివారం మృతి చెందాడు. మండలంలోని ముడిమ్యాల గ్రామా నికి చెందిన మాజీ సర్పంచ్ కొరే సువర్ణ కుమా రుడు కొరే రాజు కొంత కాలంగా భార్యపిల్ల లతో కలిసి చేవెళ్లలో నివాసం ఉంటున్నాడు. గతంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ప్రస్తుతం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడిగా ఉన్నాడు. ఆదివారం ఉదయం ఛాతిలో నొప్పి వస్తుందని చెప్పడంతో వెంటనే కుటుంబసభ్యులకు ఆస్ప త్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు.

'ఎర్లీబర్డ్'కు స్పందన

- మున్సిపాలిటీకి సమకూరిన రూ.కోటి ఆదాయం
- ముందస్తు చెల్లింపునకు మిగిలింది మరో రెండు రోజులే
- లక్ష్యం రూ.11.95 కోట్లు



ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయం

ఇబ్రహీంపట్నం: ముందస్తు ఆస్తిపన్ను చెల్లింపును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేసిన ఎర్లీ బర్డ్ పథకానికి ప్రజల నుంచి స్పందన లభించిం ది. మున్సిపాలిటీకి రూ.కోటి ఆదాయం సమకూ రింది. 5 శాతం రాయితీతో తొలుత ఏప్రిల్ 30 వరకు ఎర్లీబర్డ్ కింద పన్ను చెల్లింపునకు ఇచ్చిన గడువును మరో ఏడు రోజులు (మే 7 వరకు) పెంచింది.

విస్తృత ప్రచారం

2024- 25 ఆర్థిక సంవత్సరం పాత బకాయిలు కలుపుకొని రూ.11.50 కోట్ల పన్నుకు.. రూ.5.70 కోట్లను వసూలు చేసి, గత రికార్డులను బద్దలు కొట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 2025-26లో ఎర్లీబర్డ్ పథకం కింద ఇచ్చే రాయితీపై ప్రజ లకు అవగాహన కల్పించేందుకు మున్సిపల్ అధి కారులు విస్తృత ప్రచారం చేశారు. రాయితీతో కూడిన పన్ను చెల్లింపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మునుపటి ఉత్సాహంతో..

ఈ ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూలు లక్ష్యం రూ.11.95 కోట్లు. మునుపటి ఉత్సాహంతో రూ.6 కోట్లకు పైగా వసూలు చేసేందుకు అధికా రులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. మున్సిపాలి టీలోని 7,239 భవనాలకు గాను.. 814కు సంబం ధించి రూ. కోటి ఆస్తి పన్నును వసూలు చేయడం గమనార్హం. మరో రెండు రోజుల గడువు ఉండటం తో చెల్లింపులు మరింత పెరిగే అవకాశం ఉంది.

వినియోగించుకోండి

2025- 26 ఆర్థిక సంవత్సరం 5 శాతం రాయితీతో ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపు గడువు ఈ నెల 7 వరకు ఉంది. ఇప్పటి వరకు రూ. కోటి వసూలు అయింది. మరో రెండు రోజుల గడువు ఉంది. ఈ వెసులుబాటును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

– రవీంద్రసాగర్, కమిషనర్, ఇబ్రహీంపట్నం

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

డీసీసీబీ చైర్మన్ సత్తయ్య



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

తుర్కయంజాల్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్‌రెడ్డి అభి షేక్ రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్‌లో పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మం గమ్మ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కలి ్పంచిందని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్లు కోశిక ఐలయ్య, పుల్లగుర్రం కీర్తన, గుండ భాగ్యమ్మ, నాయకులు కొత్తకుర్మ శివ కుమార్, సామ భీంరెడ్డి, మేతరి దర్శన్, మేతరి శంకర్ తదిత రులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

ఆమనగల్లు/కడ్తాల్: సాగును లాభసాటిగా మార్చ డంతో పాటు పర్యావరణ పరిరక్షణ, రసాయన మందుల వాడకం తగ్గించడం తదితర అంశాలపై అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల యం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నుంచి 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం ప్రారంభం కానుంది. జూన్ 15 వరకు గ్రామాల్లోని రైతు వేదికల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నామని ఏఓ శ్రీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో నీటి వినియోగం, పంటల మార్పిడి, రసాయన ఎరు వుల వాడకం, భూగర్భ జలాల వినియోగం, మోతాదుకు మించి ఎరువుల వాడకం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవే త్తలు రైతులకు వివరిస్తారని పేర్కొన్నారు. 8న రావి చేడ్, టాక్రాజ్‌గూడ, 16న చల్లంపల్లి వంపుగూడ, 23న నాగిరెడ్డిగూడ, 30న వాస్‌దేవ్‌పూర్, కడ్తాల్, జూన్ 6న చరికొండ, ముద్వీన్, 16న సాలార్‌పూర్, కర్కల్‌పహాడ్ గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేయనున్నామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమాన్ని కర్షకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆమనగల్లులో..

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో సోమవారం నుంచి 'రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమ నగల్లు ఇన్‌చార్జి ఏడీఏ అరుణకుమారి ఒక ప్రకట నలో తెలిపారు. వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధి ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల్, తలకొండపల్లి మండలాల పరిధి రైతు వేదికలో జూన్ 13 వరకు రైతులకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సదస్సులో సాగును లాభసాటిగా మార్చడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, రసా యన మందుల వాడకం తగ్గించడం తదితర అంశా లపై అన్నదాతలకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పి స్తారన్నారు. 7న మాడ్గుల మండల రైతువేదికలో కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్ గ్రామంలో అవగా హన చేపట్టనున్నామని, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జర గనుందన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

తుర్కయంజాల్: మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఇంజా పూర్‌లోని 24వ వార్డు సాయినాథ్ కాలనీ వాసులు ఎమ్మెల్యేను కలిశారు. తాగునీటి పైప్ లైన్ శిథిలావస్థకు చేరిందని, సమస్యకు పరి ష్కారం చూపాలని కోరుతూ వినతిపత్రం అంద జేశారు. హెచ్‌ఎండీఏ నిధులతో కాలనీలో రోడ్లను నిర్మించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే పై విధంగా స్పందించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు వంగూరు మల్లారెడ్డి, మునగ పాటి పరమేష్, నాయకులు బొక్క వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్ల యజమానులకు అండగా ఉంటాం



కాలనీవాసులతో మాట్లాడుతున్న మంచిరెడ్డి

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి కమ్మ గూడ సర్వే నంబర్లు 240, 241, 242 ఇళ్లు, స్థలాల యజమానులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద కాలనీ వాసులతో సమావేశమయ్యారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎవరూ అధైర్య పడొద్దని, న్యాయ పరంగా అవసరమైన సహాయం అంద జేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్లు రమావత్ కల్యాణ్ నాయక్, కోశిక ఐలయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రమేష్ గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.3 కోట్లు

కమిషనర్ బాలకృష్ణ



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసిందని కమిషనర్ ఎస్.బాలకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఆస్తి పన్ను వసూలులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నేప థ్యంలో కన్సిస్టెంట్ అచీవర్స్ అవార్డుతో ప్రభుత్వం పురస్కరించిందని చెప్పారు. అం దుకు పార్కుల అభివృద్ధికి రూ.3 కోట్లు కేటా యిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొ న్నారు. ఈ నిధులతో పురపాలికలోని పార్కు లను అభివృద్ధి చేస్తామన్నారు. 1,8,9 వార్డు లకు ప్రత్యేకంగా ప్రభుత్వం నిధులు కేటా యించిందని వెల్లడించారు. ప్రజల సహకారం తోనే ఇది సాధ్యమైందని స్పష్టంచేశారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ అశోక్‌రెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ ఠాణా సీఐగా వై.అశో క్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ సీఐగా పనిచేసిన అంజిరెడ్డిని సీసీఎస్‌కు బదిలీ చేయగా, ఆయన స్థానంలో సీసీఎస్‌లో పని చేస్తున్న అశోక్‌రెడ్డిని ఇక్కడికి బదిలీ చేస్తూ రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

రైతులకు భోజన వసతి

మార్కెట్ చైర్‌పర్సన్ గీత



ఆమనగల్లు: ధాన్యం విక్రయించేందుకు మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తు న్నామని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీత తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. మార్కెట్‌కు ధాన్యం తెచ్చిన అన్నదాతలు ఆకలితో ఇబ్బంది పడకూడదనే సొంత నిధులతో వసతి కల్పిం చామని పేర్కొన్నారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్లు పాండురంగయ్య, శ్రీశైలం, అజీం, రమే శ్‌గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కులగణన నిర్ణయంపై హర్షం



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కొత్తూరు: కేంద్ర ప్రభుత్వం కులగణనకు అనుకూ లంగా ఆమోదిండంపై మండల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఆది వారం కొత్తూరు పట్టణంలో మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎంపీ డీకే అరుణ జన్మదినం సందర్భం గా కొత్తూరు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే దేశం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నాయ కులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాల్సిన అవ సరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అమడపురం నర్సింహాగౌడ్, మాణిక్యం , పాలకొండ అశోక్‌గౌడ్, రాఘవులు, జగన్ తదిత రులు పాల్గొన్నారు.

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చు కోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆది వారం పట్టణంలోని వినాయక గంజ్‌లో కాంగ్రెస్ పార్టీ నేత రవిముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి నిత్యం పట్టణంలో ఉన్న గంజ్‌కు వివిధ పనులు, వ్యాపార నిమిత్తం అనేక మంది గ్రామాల నుంచి ప్రజలు వస్తుంటారన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉం చుకొని ప్రజలకు చల్లనినీరు అందించేందుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. యువత, పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుండాలని సూచించారు. కార్య క్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నాయకులు బస్వం, జమ్రుద్‌ఖాన్, కొమ్ము కృష్ణ, నర్సింలు, ప్రదీప్ మరాటియా, భరత్ లోహటి, వాసు, మనీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించుకుంటాం.. 'దారి'వ్వండి

ఓడీఎఫ్ ఉద్యోగుల ఆవేదన



సర్వే నం.51లో ప్లాట్లు చేసుకున్న ఓడీఎఫ్ ఉద్యోగులు

శంకర్‌పల్లి: గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు చేసుకున్న లేఅవుట్‌కు రోడ్డు లేకుండా కబ్జా చేశారని, మాకు రోడ్డు ఇప్పిస్తే ఇళ్లు నిర్మించు కుంటామని కొంతమంది ఓడీఎఫ్ ఉద్యోగులు ఆవే దన వ్యక్తం చేశారు. వారు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. 1991-92లో సింగాపురం(ప్ర స్తుతం శంకర్‌పల్లి మున్సిపాలిటీ) గ్రామంలోని సర్వే నం.51లో మూడెకరాల ఎనిమిదిన్నర గుం టల భూమిని కొంతమంది ఓడీఎఫ్ ఉద్యోగులు కలిసి కొనుగోలు చేశారు. అనంతరం దానిని లేఅవు ట్‌గా చేసి, 58 ప్లాట్లుగా మార్చారు. ఈ లేఅవుట్‌కు శంకర్‌పల్లి నుంచి సంగారెడ్డివైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న సర్వే నం.52లో నుంచి ఉం ది. అయితే ఆ సర్వే నంలో అప్పటికే లేఅవుట్ చేసి, 30ఫీట్ల రోడ్డు వేసి ఉంది. దానిని ప్రధాన రహదారి గానే చూపుతూ వీరు లేఅవుట్ చేసుకొని గ్రామ పం చాయతీ నుంచి అనుమతి తీసుకున్నారు. కాలక్రమే ణా సర్వే నం.52లోని రహదారిని కొంతమంది వ్యక్తులు తమదని స్వాధీనం చేసుకున్నారు. దీంతో మా లేఅవుట్‌కు వెళ్లేందుకు దారి లేకుండా పోయిందని, దీనిపై విచారణ జరపాలని కోరుతు న్నారు. ఇప్పటికే దీనిపై మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌లకి ఫిర్యాదు చేసినట్లు స్పష్టం చేస్తున్నారు. అధికారులు తమ సమస్యపై స్పందిం చి, రోడ్డు ఇప్పిస్తే ఇళ్లు నిర్మించుకుంటామని కోరుతున్నారు.

నిరుపేదలకు అండగా కాంగ్రెస్

ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్



బాధితురాలి కుటుంబ సభ్యులకు చెక్కు అందిస్తున్న భాస్కర్‌గౌడ్

కేశంపేట: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అం డగా ఉంటుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్క ర్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నిర్దవెళ్లి గ్రామానికి చెందిన బండ వెంకటమ్మ అనారోగ్యం తో ఆస్పత్రిలో చికిత్స పొందింది. నిరుపేద కుటుం బం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమం త్రి సహాయనిధి నుంచి రూ.33వేలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆ చెక్కును ఆదివారం భాస్కర్‌గౌడ్ గ్రామస్తుల సహకారంతో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీశైలం, ఖాజాపాషా, జంగయ్య, ముత్యాలు, మల్లయ్య, రాజేందర్, రామకృష్ణ, బద్రునాయక్, కొడూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కేంద్రం

- ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- చల్లంపల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి తదితరులు

కడ్తాల్: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ.. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కుడు చల్లా సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధి చల్లంపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో నేడు అనేక విపత్కర పరిస్థితులు నెలకొన్నాయని, రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పరిపాలించాల్సిన బీజేపీ సర్కార్.. రాజ్యాంగాన్ని విస్మరించి, అప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. అహింస, శాంతి సిద్ధాంతాలను మనకు అలవర్చిన మహాత్ముడి స్ఫూర్తిగా, రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆశయాలను కాపా డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై సంవి ధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ భావంతో దృఢమైన సమాజాన్ని నిర్మిద్దామని, రాజ్యాంగం చూపిన మార్గంలో పయ నిద్దామన్నారు.

సకల జనహితం.. కాంగ్రెస్ అభిమతం

సకల జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు. అధికా రంలోకి వచ్చిన అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను క్రమంగా అమలు చేస్తోందన్నారు. అర్హులంద రికీ అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రజాపాలన, సంక్షేమాభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు పెం చాలని కోరుతూ పారిశుధ్య కార్మికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకుడు సురేంద ర్‌రెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ యాటగీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎస్సీసెల్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్య క్షుడు జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీక్యానాయక్, నాయ కులు హన్మానాయక్, పర్వతాలు, నరేందర్, బీక్యా నాయక్, వెంకటేశ్, రమేశ్‌గౌడ్, నారాయణరెడ్డి, మల్లేశ్, మహేశ్, బాలరాజు, జవహర్, అశోక్, రవి, ఇక్బాల్, లక్ష్మణ్, రాములు తదితరులు ఉన్నారు.

హామీలను విస్మరిస్తున్న ప్రభుత్వం

కొందుర్గు: ఇళ్లు లేని పేద కుటుంబాలకు ఇంది రమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఊరిస్తూ వస్తుందే తప్పా ఎక్కడ కూడా ఇప్పటివరకు పునాది రాయి వేసింది లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య విమర్శించారు. ఆదివారం మండలంలోని మహదే వ్‌పూర్‌లో సీపీఐ మండల కార్యదర్శి బాగళ్ల నర్సిం హ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావొస్తున్నా నేటికీ ఇంది రమ్మ ఇళ్లు నిర్మించలేదని, ఇంకా సర్వేల పేరుతోనే కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మహిళ లకు ఉచిత బస్సు తప్పా ఏ హామీ సరిగా అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఐ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరిం చారు. సమావేశంలో నాయకులు యాదయ్య, రవి, కిష్టయ్య, వెంకటయ్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



ఇళ్ల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

కొత్తూరు: మండల కేంద్రంలోని నారాయణగూడ కాలనీలో ప్రధాన రోడ్డు పక్కన ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదక రంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. నిత్యం ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో నుంచే వం దలాది మంది సంచరిస్తుంటారని తెలిపారు. ప్రజలు ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించిన ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆరోపి స్తున్నారు. గతంలో పలుమార్లు సంబంధిత శాఖలకు చెందిన అధికారులకు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరినా పట్టించు కోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి, ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని కోరారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్ 9912220386